



# కరపత్రం

SINCE 2014

మంగళవారం జూన్ 17 2025 | సంపుటి :0 | సంచిక :242 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4

# బీఆర్ఎస్ వందేళ్ల విధ్వంసం చేసింది


## వాళ్ల తప్పులు సరిదిద్దడానికి రోజుకు 18 గంటలు పనిచేస్తున్నం



- రుణమాఫీ: రైతు రుణమాఫీపై తమ ప్రభుత్వం మాట నిలబెట్టుకుందని రేవంత్ రెడ్డి తెలిపారు.
- వరి సాగు ప్రోత్సాహం: గత పాలకులు "వరి వేస్తే ఉరి" అన్నారని, కానీ తమ ప్రభుత్వం వడ్లు పండించిన రైతులకు రూ. 500 బోనస్ ఇస్తుందని చెప్పారు.
- వ్యవసాయ అభివృద్ధి: రైతును రాజును చేయడమే కాకుండా వ్యవసాయాన్ని పండుగ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

బీఆర్ఎస్ చేసిన విధ్వంసం వందేళ్లు కోలుకోలేనిదన్నారు సీఎం రేవంత్ రెడ్డి. వాళ్లు చేసిన తప్పులు సరి చేయడానికి రోజుకు 18 గంటలు పనిచేస్తున్నామని చెప్పారు రేవంత్. రైతులను కాదనుకున్న వారు అధికారంలోకి రాలేరని చెప్పారు. రైతుల ఆశీర్వాదం ఉంటేనే పాలకుల కుర్చీలు పదిలంగా ఉంటాయన్నారు. సర్పంచ్ నుంచి సీఎం వరకు ఏ పదవి రావాలన్నా రైతులకు అండగా నిలవాల్సిందేనని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యంలో రైతులే రాజులని అన్నారు.
18 నెలలుగా ప్రభుత్వాన్ని విమర్శిస్తూ వీధి నాటకాలు ఆడుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీ వడ్డీలకే సరిపోయింది. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది. బీఆర్ఎస్ చేసిన విధ్వంసం వందేల్లు కోలుకోలేనిది. రైతు రుణమాఫీపై మాట నిలబెట్టుకున్నాం.గత పాలకులు వరి వేస్తే ఉరి అన్నారు. 2లో..

## రైతు భరోసా





- (సోమవారం) రైతు భరోసా నిధులు పంపిణీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. మంత్రులతో సమావేశం తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.

2లో

## రాష్ట్రంలోని వైద్య కళాశాలలన్నీ పూర్తి వసతులతో పని చేయాలి

- రాష్ట్రంలోని 34 వైద్య కళాశాలలు పూర్తి స్థాయి వసతులతో పని చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.




హైదరాబాద్: రాష్ట్రంలోని 34 వైద్య కళాశాలలు పూర్తి స్థాయి వసతులతో పని చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని 26 మెడికల్ కళాశాలల్లో సదుపాయాలపై ఇటీవల అసంతృప్తి వ్యక్తం చేసిన జాతీయ వైద్యమండలి.. ఈ నెల 18న దిల్లీకి వచ్చి వివరణ ఇవ్వాలని వైద్యారోగ్యశాఖ కార్యదర్శి, డీఎంఈని ఆదేశించింది. ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ కూడా వర్చువల్‌గా హాజరుకావాలని స్పష్టం చేసింది. 2లో..

# జైలుకు వెళ్లాలని కేటీఆర్‌కు కుతూహలంగా ఉన్నట్లుంది: సీతక్క



స్థానిక సంస్థల ఎన్నికలకు వారం రోజుల్లో నోటిఫికేషన్ వస్తుందని తాను చెప్పలేదని, వారంలోగా స్పష్టత వస్తుందని మాత్రమే చెప్పానని మంత్రి సీతక్క తెలిపారు.

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికలకు వారం రోజుల్లో నోటిఫికేషన్ వస్తుందని తాను చెప్పలేదని, వారంలోగా స్పష్టత వస్తుందని మాత్రమే చెప్పానని మంత్రి సీతక్క తెలిపారు. కేబినెట్‌లో నిర్ణయం తీసుకోకుండా ఎలా చెబుతానని అన్నారు. సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. " స్థానిక సంస్థల ఎన్నికలపై ఇవాళ స్పష్టత వస్తుందని భావిస్తున్నాను. 2లో..

## ఖాజాగూడలో 27 ఎకరాల భూమి ఆక్రమణపై నలుగురు ఎమ్మెల్యేల పిల్.. హైకోర్టులో విచారణ

- శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడలోని ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందంటూ నలుగురు ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి, మురళీనాయక్ పిల్ దాఖలు చేశారు.



2లో

## ఉపాధ్యాయుడి నుంచి లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ములుగు డీఈవో

- ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో) పాణిని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు చిక్కారు.



2లో

# నన్ను జైల్లో పెడితే విశ్రాంతి తీసుకుంటా: కేటీఆర్

ఫార్ములా ఈ-రేసు కేసులో కేటీఆర్ విచారణ ముగిసింది. ఏసీబీ అధికారులు ఆయన్ను 8 గంటలపాటు ప్రశ్నించారు.

హైదరాబాద్: ఫార్ములా ఈ-రేసు కేసులో కేటీఆర్ ఏసీబీ విచారణ ముగిసింది. ఏసీబీ అధికారులు ఆయన్ను 8 గంటలపాటు ప్రశ్నించారు. కేటీఆర్ సెల్‌ఫోన్‌ను సీజ్ చేసేందుకు అధికారులు ప్రయత్నించారు. అయితే, ఇవాళ విచారణకు సెల్‌ఫోన్ తీసుకురాలేదని కేటీఆర్ చెప్పారు. ఈ-రేసు సమయంలో వాడిన సెల్‌ఫోన్లను అప్పగించాలని కేటీఆర్‌ను అధికారులు ఆదేశించారు. ఈ నెల 18లోపు సెల్‌ఫోన్లను అప్పగించాలని స్పష్టం చేశారు. 2లో..

# విద్యార్థులకు నోటుబుక్స్ యూనిఫామ్స్ పంపిణీ



గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గండు వెంకటేష్

**పరిగి కరపత్రం ప్రతినిధి జూన్ 16**

పరిగి మండలం రాపోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫేమస్ స్కూల్లో బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్ధులకు పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ పంపిణీ చేసిన రాపోలు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గండు వెంకటేష్.వారు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో పంపిణీ కార్యక్రమం నిర్వహించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వనిదే అని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఉప్పరి రాకేష్, ప్రధానోపాధ్యాయులు రమేష్, ప్రైమర్ స్కూల్ ఉపాధ్యాయులు యాదమ్మ, నాయకులు గండు రాధాకృష్ణ ,కళ్యాణ్,ఎం.యాదయ్య గ్రామ సెక్రెటరీ బుచ్చయ్య, స్కూల్ సిబ్బంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## సుల్తాన్ పూర్ తాండ ప్రాథమిక పాఠశాలలో యూనిఫార్మ్స్ పంపిణీ




**పరిగి కరపత్రం ప్రతినిధి జూన్ 16**

వికారాబాద్ జిల్లా పరిగి మండలం ఎంపీపీస్ సుల్తాన్ పూర్ తండా పాఠశాల లో విద్యార్థులకు ఏక రూప దుస్తుల పంపిణి చేసిన పరిగి మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు తౌర్య నాయక్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభత్వం ప్రతి సంవత్స మదిరిగా ఈసారి పాఠశాలలు ప్రారంభం రోజున పుస్తకాలు ప్రతి ప్రభుత్వ పాఠశలల్లో ప్రతి విద్యర్థికి నోట్ బుక్స్ అందించడం జరిగింది.అందులో బాగంగా ఈ రోజు విధ్యార్థులకు దుస్తుల పంపిణి చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రదనోపా ద్యాలు యూసుఫ్,ఉపాధ్యాయులు మంచనపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సును ప్రతి ఒక్కరు వినియో గించుకోవాలి

**పరిగి తహసిల్దార్ ఆనంద్ రావు**





**పరిగి కరపత్రం ప్రతినిధి జూన్ 16**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టా త్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులో భాగంగా పరిగి మండలం గడిసింగాపూర్ గ్రామంలో సోమవారం భూభారతి రెవెన్యూ సదస్సును ఎమ్మార్వో ఆనంద్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... భూభారతి సదస్సులో అర్జిదారుల వినతలను స్వీకరించి ఎప్పటి కప్పుడు పరిష్కారమయ్యే విధంగా చూస్తామన్నారు. భూభారతి చట్టం అమల్లో భాగంగా రైతులు రెవెన్యూ సదస్సులో తమ సమస్యలను తెలియపరుస్తే వెంటనే చర్యలు తీసుకుంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నస్కల్ రైతు వేదికలో విసి ప్రోగ్రాం

**పరిగి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బి. పరుశురాం రెడ్డి**

**పరిగి కరపత్రం ప్రతినిధి జూన్ 16**



పరిగి మండలం నస్కల్ రైతు వేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విసి ప్రోగ్రాం లో పాల్గొన్న పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భూమన్న గారి పరశురాం రెడ్డి, పరిగి పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎం. శశికళ ఆనంద్, ఎంఏఓ రజిత, ఏఈఓ లు కావ్య, దివ్య, ప్రిసిల్ల, పరిగి మండల వైస్ ప్రెసిడెంట్ ఆనందం, నాయకులు గనేమోని శ్రీనివాస్, నస్కల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్, మాజీ ఎంపీటీసీ వెంకటేష్,రైతులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతు భరోసా

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ఇవాల్టి నుంచే (సోమవారం) రైతు భరోసా నిధులు పంపిణీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. మంత్రులతో సమావేశం తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపైనా సీఎం చర్చించారు. జిల్లా ప్రజాప్రతినిధులతో ఇంఛార్జి మంత్రులతో సమన్వయం చేసుకోవాలన్నారు. సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని నిర్ణయించారు.

పాతబస్తీ మెట్రో కనెక్టివిటీ ప్రాజెక్టుకు రూ.125 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2025-26 బడ్జెట్‌లోనే రూ.500 కోట్లు కేటాయించింది. అందులోనుంచి రూ.125 కోట్లు విడుదల చేస్తూ పరిపాలన అనుమతులు ఇచ్చింది. వేములవాడ అభివృద్ధికి రూ. 25కోట్లు మంజూరు చేసింది.

## ఉపాధ్యాయుడి నుంచి లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ములుగు డీఈవో

మొదటిపేజీ తరువాయి

ములుగు: ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో) పాణిని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు చిక్కారు. ఆయనతో పాటు జూనియర్ అసిస్టెంట్ దిలీప్‌ను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. జిల్లాకు చెందిన ఉపాధ్యాయుడు హర్జి వ్యక్తిగత కారణాలతో మూడు నెలలపాటు సెలవులో ఉన్నారు. సెలవులు పూర్తి కావడంతో తిరిగి విధుల్లో చేరేందుకు ములుగు డీఈవో కార్యాలయంలో రిపోర్టు చేశారు. విధుల్లో చేరేందుకు అనుమతి ఇవ్వడానికి ఉపాధ్యాయుడి నుంచి డీఈవో రూ.20వేలు లంచం డిమాండ్ చేశారు. దీంతో ఆయన ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ప్రణాళిక ప్రకారం ఉపాధ్యాయుడు హర్జి.. డీఈవో పాణినికి రూ.20 వేలు లంచం ఇస్తుండగా ఏసీబీ డీఎస్పీ ఆధ్వర్యంలోని బృందం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుంది. డీఈవో, జూనియర్ అసిస్టెంట్‌ను అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరుపర్చనున్నట్లు ఏసీబీ డీఎస్పీ తెలిపారు.

## గోదావరి - బనకచర్లపై హరీశ్‌రావు వ్యాఖ్యలు తెలంగాణకు నష్టం: ఉత్తమ్



హైదరాబాద్: గోదావరి- బనకచర్ల ప్రాజెక్టుపై మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యల వల్ల తెలంగాణకు నష్టమని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. ఆల్ వాటర్స్ అనే పదం కింద ఏపీ 200 టీఎంసీలు తీసుకోగలదనే హరీశ్‌రావు వాదన తప్పని చెప్పారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. " వరద నీటిని తీసుకోవడానికి ఏపీకి అనుమతి లేదు. చట్టబద్ధం కాదు. లింక్ ప్రాజెక్ట్‌లో పేర్కొన్న 200 టీఎంసీలు బచావత్ ట్రైబ్యునల్ కేటాయించిన నీటిలో భాగం కాదు. గోదావరిలో వరద నీటిని అధికారికంగా నిర్వచించలేదు. లెక్కించలేదు. బచావత్ ట్రైబ్యునల్ గతంలో ఉమ్మడి ఏపీకి 1,480 టీఎంసీలు కేటాయించింది. గోదావరి జలాల్లో తెలంగాణకు 970 టీఎంసీలు ఉన్నాయి. గోదావరి- బనకచర్ల లింక్ ప్రాజెక్టు అన్నింటికీ విరుద్ధం. కృష్ణా జలాల్లో మనకు దక్కాల్సిన వాటాను పొందడంలో భారాస విఫలమైంది." అని ఉత్తమ్ తెలిపారు.

## సెప్టెంబర్ నెల కోటా తిరుమల శ్రీవారి దర్శనం టికెట్లు ఎప్పుడంటే..



సెప్టెంబర్ నెలకు సంబంధించి తిరుమల శ్రీవారి దర్శనం, గదుల కోటా విడుదల తేదీల వివరాలను తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) వెల్లడించింది.

తిరుమల: సెప్టెంబర్ నెలకు సంబంధించి తిరుమల శ్రీవారి దర్శనం, గదుల కోటా విడుదల తేదీల వివరాలను తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) వెల్లడించింది. శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లను జూన్ 18న ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఇ-సేవా టికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం జూన్ 20వ తేదీ ఉదయం 10 గంటలకు వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఇ-సేవా టికెట్లు పొందిన భక్తులు జూన్ 20 నుంచి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటలలోపు డబ్బు చెల్లిస్తే లక్కీడిప్ టికెట్ మంజూరు అవుతుంది.

జూన్ 21 ఉదయం 10 గంటలకు.. కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకరణ సేవా టికెట్లు

జూన్ 21 మధ్యాహ్నం 3 గంటలకు.. వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటా టికెట్లు

జూన్ 23 ఉదయం 10 గంటలకు.. అంగప్రదక్షిణ టోకెన్లు

జూన్ 23 ఉదయం 11 గంటలకు.. శ్రీవాణి ట్రస్టు ఆన్‌లైన్ కోటా టికెట్లు

జూన్ 23 మధ్యాహ్నం 3 గంటలకు.. వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్న వారికి ఉచిత ప్రత్యేక దర్శన టికెట్లు

జూన్ 24 ఉదయం 10 గంటలకు.. ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లు

జూన్ 24 మధ్యాహ్నం 3 గంటలకు.. తిరుపతి, తిరుమలలో గదుల బుకింగ్

జూన్ 25 మధ్యాహ్నం 3 గంటలకు ఆగస్టు నెలకు సంబంధించి శ్రీవారి సేవ, పరకామణి సేవ, నవీనత సేవ, గ్రూప్ సూపర్‌వైజర్ల సేవల కోటా

శ్రీవారి దర్శనం, ఆర్జిత సేవాలకు సంబంధించి టికెట్లను కేవలం https://ttdevasthanams.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా మాత్రమే బుక్ చేసుకోవాలని తితిదే సూచించింది.

## రాష్ట్రంలోని వైద్య కళాశాలలన్నీ పూర్తి వసతులతో పని చేయాలి

మొదటిపేజీ తరువాయి

ఈ నేపథ్యంలో సమీక్ష నిర్వహించిన సీఎం.. కళాశాలల్లో క్షేత్రస్థాయి పరిశీలనకు అధికారులతో కమిటీ వేయాలని ఆదేశించారు. మూడేళ్లలో అన్ని వసతులు సమకూర్చాలని, అవసరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేస్తుందని చెప్పారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అనుమతుల వివరాలు ఇస్తే.. కేంద్ర మంత్రి నడ్డాను సంప్రదించి వాటిని పరిష్కరిస్తామని పేర్కొన్నారు "నర్సింగ్ కళాశాలల్లో జపనీస్ భాషను ఆప్షనల్‌గా నేర్పించాలి. జపాన్‌లో మన నర్సింగ్ సిబ్బందికి డిమాండ్ ఉంది. ప్రతి నెలా మూడో వారంలో వైద్య, విద్య శాఖలపై సమీక్ష ఉండాలి" అని సీఎం దిశా నిర్దేశం చేశారు. అనంతరం మంత్రులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికలు, రైతుభరోసా, ఇతర అంశాలపై చర్చించారు.

## బీఆర్ఎస్ పదేళ్ల విధ్వంసం చేసింది

మొదటిపేజీ తరువాయి

మేం వడ్లు పండించిన రైతులకు 500 బోనస్ ఇస్తున్నాం.రైతును రాజును చేయడమే కాదు..వ్యవసాయాన్ని పండుగ చేస్తామన్నారు రేవంత్.

రేషన్ షాపుల్లో సన్న బియ్యం ఇస్తున్నాం. మద్దతు ధరతో ధాన్యం కొంటున్నాం. సన్న వడ్లతో పేదల కడుపు నింపుతున్నాం. దేశంలో వరి పండించడంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉంది. సర్పంచ్ లకు గత ప్రభుత్వమే బకాయి పడింది. గత ప్రభుత్వ బకాయిలు చెల్లిస్తున్నాం . రైతుల కోసం ఇప్పటి వరకు లక్ష కోట్లు ఖర్చు చేశామని చెప్పారు రేవంత్.

సీఎం రేవంత్ రెడ్డి రైతు నేస్తం ప్రోగ్రామ్ ను ప్రారంభించారు. రాజేంద్రనగర్ లోని అగ్రి వర్శిటీలో 1034 రైతు వేదికల నుంచి రేవంత్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ముఖాముఖి నిర్వహించారు. రైతు భరోసా,రుణమాఫీ, రైతుల సమస్యలు,సన్నవడ్ల బోనస్ పై రైతులను అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా సన్న బియ్యం,రైతు భరోసా,బోనస్ పై ఆనందం వ్యక్తం చేశారు.

## జైలుకు వెళ్లాలని కేటీఆర్‌కు కుతూహలంగా ఉన్నట్లుంది: సీతక్క

మొదటిపేజీ తరువాయి

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నాయి. బీసీలకు రిజర్వేషన్ల అంశంపై ఎలా ముందుకు వెళ్లాలో ఇవాళ స్పష్టత వస్తుందని భావిస్తున్నా.

జైలుకు వెళ్లాలని కేటీఆర్‌కు కుతూహలంగా ఉన్నట్లుంది. కవిత జైలుకు వెళ్లి రాగానే లిక్కర్ కేసుపై దృష్టి మళ్లించేందుకు బీసీలు, మహిళలు, దళితులపై ప్రేమ ఒలకబోస్తున్నారు. సానుభూతి కోసమో, లేదంటే ప్రజలను రెచ్చ గొట్టేందుకో జైలుకు వెళ్లాలని ఆయన భావిస్తున్నట్లున్నారు. ప్రభుత్వం చట్టప్రకారమే నడుస్తుంది. ఎలాంటి కక్షలు లేవు. ప్రభుత్వం కక్ష సాధింపులకే పాల్పడితే.. ప్రభుత్వం రాగానే వాళ్లను జైల్లో వేసే వాళ్లం కదా. కక్షలు, కార్పణ్యాలు భారాస వాళ్లకే ఉంటాయి. సీఎం రేవంత్‌రెడ్డి పౌరుషంతో మాట్లాడితే.. కేటీఆర్ పొగరుతో మాట్లాడుతున్నారు" అని సీతక్క విమర్శించారు.

# నన్ను జైల్లో పెడితే విశ్రాంతి తీసుకుంటా: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

విచారణ అనంతరం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. "ఈ కార్ రేసింగ్‌పై అసెంబ్లీలో చర్చిద్దామంటే.. రేవంత్ పారిపోయారు. లై డిటెక్టర్ పరీక్షకు కూడా సిద్ధమని చెప్పినా పత్తాలేరు. ఏసీబీ విచారణలో అధికారులు ఉదయం నుంచీ ఒకటే ప్రశ్న తిప్పి తిప్పి అడిగారు. అవినీతి ఎక్కడ ఉందని ఏసీబీ అధికారులనే అడిగాను. పైనుంచి రాసిచ్చిన ప్రశ్నలనే ఏసీబీ అడిగింది. రేవంత్ జైలుకెళ్లారు.. మమ్మల్నీ జైల్లోపెట్టి పైశాచిక ఆనందం పొందాలని చూస్తున్నారు. నన్ను జైల్లో పెడితే విశ్రాంతి తీసుకుంటా. వందల కొద్దీ కేసులు పెట్టినా.. జైల్లో పెట్టినా భయపడను"అని అన్నారు. ది

## ఖాజాగూడలో 27 ఎకరాల భూమి ఆక్రమణపై నలుగురు ఎమ్మెల్యేల పిల్.. హైకోర్టులో విచారణ

మొదటిపేజీ తరువాయి



హైదరాబాద్: శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడలోని ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందంటూ నలుగురు ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి, మురళీనాయక్ పిల్ దాఖలు చేశారు. దీనిపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ పిటిషన్‌పై సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. ఖాజాగూడలోని సర్వే నెంబర్ 119, 122లో ఉన్న 27.18 ఎకరాల భూమిని ఆక్రమించారన్నారు. సర్వే నెంబర్ మార్చి పోరంబోకు భూమిని ఆక్రమించారని చెప్పారు. భూమి విలువ రూ.10 వేల కోట్లు ఉంటుందని తెలిపారు.

రంగారెడ్డి కలెక్టర్ 2023లో నిరభ్యంతర పత్రం జారీ చేయడంతో జీహెచ్‌ఎంసీ భవన నిర్మాణాలకు అనుమతి ఇచ్చిందని న్యాయవాది పేర్కొన్నారు. ప్రస్తుతం ఆ స్థలంలో 8 టవర్లు నిర్మిస్తున్నారని.. ఒక్కో దాంట్లో 47 అంతస్తులు ఉన్నాయని వివరించారు. ఇవన్నీ ఖాజాగూడ చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయని తెలిపారు. మరోవైపు ఓ ప్రైవేటు పాఠశాలకు 150 మీటర్ల పరిధిలోనే రెడీమిక్స్ ప్లాంటు ఏర్పాటు చేశారని చెప్పారు. దీంతో పర్యావరణం కాలుష్యమై విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని న్యాయవాది వివరించారు. ఆక్రమణకు గురైన భూమిని స్వాధీనం చేసుకునేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని చిక్కుడు ప్రభాకర్ కోర్టును కోరారు. వాదనలు విన్న న్యాయస్థానం.. ప్రభుత్వం, రెవెన్యూ ముఖ్యకార్యదర్శి, రంగారెడ్డి కలెక్టర్, జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ, హైడ్రాకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

# మెట్ పల్లి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేత

- గాజెంగి మహేశ్వర్, కరపత్రం ప్రతినిధి
- అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం
- పేద ప్రజల సొంతింటి కల నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు






మెట్ పల్లి మండలం వేంపేట గ్రామం SVS ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించగా, ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు పాల్గొని ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తుందని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేద ప్రజల సొంతింటి కల సహకారం చేయడం కోసమే ఇందిర ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగానే అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టాలని, నిర్మాణం త్వరగా పూర్తి చేసేవారికి వారికి 10 వేల 116 రూపాయల బహుమతి అందజేస్తానని జువ్వాడి నర్సింగరావు తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో అధికారంలో ఉండి కనీసం గ్రామానికి 10 ఇండ్లను కూడా మంజూరు చేయలేక పోయిందని, కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 18 నెలల వ్యవధిలోనే జనాభా ప్రాతిపదికన అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే పేదవారు కూడా సన్న బియ్యం తో కడుపునిండా తినాలని సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేషన్ కార్డుదారులందరికీ రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు బ్లాక్,మండల,కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి,తీపిరెడ్డి అంజిరెడ్డి మాజీ జేపీటీసీలు ఆకుల లింగారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీలు భూలక్ష్మి,నీల,అంజయ్య, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు,కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు, కార్యకర్తలు ,వార్డ్ ఆఫీసర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# బోధనాభ్యసన సామాగ్రి ఉపాధ్యాయుల బోధనను సులభతరం చేస్తాయి








విద్యార్థులకు అవగాహన కలుగజేస్తున్న దృశ్యం

- ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి

**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**

బోధనాభ్యసన సామాగ్రి ఉపాధ్యాయుల బోధనను సులభతరం చేస్తాయని ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం ఇబ్రహింపట్నం మండలంలోని కోమటికొండాపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా యఫ్ ఎల్ ఎన్ - ఎల్ ఐ పి దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తయారుచేసిన బోధనాభ్యసన సామాగ్రి(టి ఎల్ ఎం), వివిధ తరగతులలో 'ఆశించిన అభ్యసన ఫలితాల చార్ట్' లు ప్రదర్శించి వీటి గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. ఇట్టి ప్రదర్శన విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బోధనాభ్యసన సామాగ్రి ఉపాధ్యాయుల బోధనను సులభతరం చెయ్యడమే కాకుండా,టిఎల్ ఎం ద్వారా బోధిస్తే విద్యార్థులు బడిపట్ల ఆకర్షితులై హాజరు శాతం పెరిగే అవకాశం ఉందని తెలిపారు. విద్యార్థులచే గత సంవత్సరం వారు చదివిన కథల మరియు పాఠ్య పుస్తకాలు చదివించి బాగా చదివిన వారికి "నేను బాగా చదువగలను" అనే గుర్తింపు బ్యాడ్జ్ తో అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రాధిక, ఉపాధ్యాయులు సుధారాణి, విశాల్, నర్మదా, రాసూరి రాణి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆలయ కమిటీ నూతన కార్యవర్గం ఏర్పాటు

**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో సోమవారం నూతన ఆలయ కమిటీ ఏర్పాటు జరిగింది. 16 కుల సంఘాల పెద్దమనుషులతో కూడిన నూతన కమిటీ ఏర్పాటు జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ గా నాంపల్లి వేంకటాద్రి, ఉపాధ్యక్షుడిగా బాస పెద్దోల్ల మల్లేష్, కోశాధికారిగా నలిమేల రాజేందర్ మరియు రైటర్ గా రెడ్డవేన లక్ష్మీ నర్సయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా కోబ్బజి లక్ష్మీ నర్సయ్య, కుమ్మరిపెల్లి నరేష్, అల్లకొండ కిషన్, ఆకు రాజశేఖర్, బర్కం రాజ గంగారాం, సుద్దాల రెడ్డి, ఆకు చిన్న రాజం, మైలారపు గంగారాం, గుగ్లవత్ రాజేందర్ మరియు మంగ్లారపు వినోద్ లను ఎన్నుకున్నారు. కమిటీ ఏర్పాటు అనంతరం అతి పురాతన శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన కమిటీ సభ్యులకు ఆలయ అర్చకులు మంత్రరాజం శ్రీనివాసాచార్యులు ఆశీర్వచనం అందజేశారు. నూతన ఆలయ కమిటీ సభ్యులను గ్రామస్తులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న నూతన కార్యవర్గం

# భూ భారతి సదస్సు ను వినియెగించుకోవాలి





- ఇబ్రహీంపట్నం తాహసిల్దార్ వరప్రసాద్
- భూ భారతి సదస్సు ను వినియోగించుకోవాలి

**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**

భూమి సమస్యల పరిష్కారానికి భూ భారతి సదస్సులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని తహసిల్దార్ తెలిపారు. భూ సమస్యలు ఉంటే భూభారతి రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు చేసుకోవాలని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల తాహసిల్దార్ వరప్రసాద్ అన్నారు. సోమవారం మండలం లోని తిమ్మాపూర్, కోజాన్ కొత్తూరు గ్రామాల్లో రెండు బృందాలు గా తహసీల్దార్ వరప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్ లు భూ బారతి సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ మండల రైతులు ఏదైనా భూ సమస్య ఉంటే గ్రామాల వారిగా నిర్వహిస్తున్న భూభారతి సధస్సులలో దరకాస్తు చేసి రసీదు తీసుకోవాలని, సమస్యలు ఉన్న భూముల దరకాస్తులు పరిశీలించి సత్వర పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. అధికారులు, రైతుల నుండి పలు దరకాస్తులు స్వీకరించారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భోరిగాం రాజు,మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేంధర్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధురాలిని రేప్ చేసిన కేసులో ఇద్దరికీ జీవిత ఖైదు మరియు లిలక్షా పదివేలు జరిమానా

వృద్ధురాలిని రేప్ చేసినందుకు ఇద్దరు ముద్దాయిలకు జీవిత ఖైదు, మరియు ఒకొక్కరికి రూ.1,01,000 జరిమానా కడప మహిళా మరియు 7వ అదనపు జిల్లా జడ్జి కోర్టు తీర్పు విధించారు. పోలీస్ ల వివరాల మేరకు.. సుండుపల్లి మండలం పెదినేని కాలువ గ్రామం, తోట హరిజనవాడ కొమ్మ చెన్నమ్మ అనే వృద్ధురాలిని 2022 సంవత్సరంలో నరసింహులు, నవీన్ రేప్ చేసినందుకు జీవిత ఖైదు పడిందని తెలిపారు. ఇలాంటి ఘటనలకు పాల్పడే వారికి కోర్టు తీర్పు ఒక గుణపాఠం కావాలని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.


# పేద విద్యార్థుల చదువు లకు ఒక వరం తల్లికి వందనం

పేద విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన ఆదారంగా నిలిచిన తల్లికి వందనం పథకం విజయవంతంగా అమలవుతున్న సందర్భంగా రామాపురం మండలం చిట్లూరు గ్రామం హరిజనవాడ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేసి పథకం విజయాన్ని ప్రజలతో కలిసి జరుపుకున్నారు. పథకంతో ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు తల్లుల బ్యాంక్ ఖాతాల్లో నేరుగా నిధులు జమ అవడం విద్యలో వెలుగులు నింపిందని అన్నారు తల్లిని గౌరవించడం అనేది ఒక కుటుంబానికి మాత్రమే కాదు... సమాజానికి పునాది. ఈ భావనతో తల్లికి వందనం పథకాన్ని సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారని," అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులు, తల్లులు విద్యార్థులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరి ముఖాల్లో ఆనందం వెలుగులు కనిపించాయి.

# వైయస్ జగన్ అంటే నమ్మకం...చంద్రబాబు అంటే మోసం

నందిగామవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో కూటమి ప్రభుత్వ ఏడాది పాలనా వైఫల్యాలపై "వైయస్ జగన్ అంటే నమ్మకం...చంద్రబాబు అంటే మోసం" వైయస్ఆర్‌సీపీ పుస్తకం నందిగామ నియోజకవర్గ వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నందిగామ మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు పార్టీ నాయకుల తో కలసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ పట్టణ, నాలుగు మండలాల కన్వీనర్లు ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# ఇబ్రహింపట్నం లో ప్రజావాణి



మండల ప్రజావాణిలో పాల్గొన్న అధికారులు

**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**

జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రం లోని తహసీల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా పలుశాఖలకు చెందిన అధికారులు ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ మంగ్యానాయక్, ఎపియం శంకర్, కంప్యూటర్ ఆపరేటర్ కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేని ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**

పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం పరిధిలో అనేక ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా నడుస్తున్నాయనీ, వాటిపై చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగ అధికర ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ కోరారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో అదనపు కలెక్టర్ దాసరి వేణుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరిఖనిలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ - సప్తగిరి కాలనీ, గోదావరిఖని, క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్, ఆపిల్ కిడ్స్, గుడ్ మార్నింగ్ గ్రామర్ స్కూల్,ఉషోదయ హైస్కూల్, మార్గదర్శి హైస్కూల్, రెయిన్బో హై స్కూల్, స్పెక్ట్రా



హైస్కూల్, మాతృమందిర్ హైస్కూల్ వివిధ పాఠశాలలు జీఓ ఎంఎస్ నెం.1 ప్రకారం అవసరమైన ప్రభుత్వ అనుమతులు లేకుండానే నడుస్తున్నాయన్నారు. తప్పుడు ధ్రువీకరణ పత్రాలు చూపిస్తూ తల్లిదండ్రులను అయోమయంలోకి నెట్టి వేస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని, యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్బుక్స్‌ను అధిక ధరలకు విక్రయిస్తు తల్లిదండ్రుల వద్ద నుండి అధిక మొత్తంలో డబ్బులు దండుకుంటున్నారన్నారు. ఈ అక్రమ కార్యకలాపాలను రామగుండం ఎంఈఓ, పెద్దపల్లి జిల్లా డిఈఓ ఊహించదగినంతగా సహకరిస్తున్నారని, వారు లబ్ధి పొందుతూ లేనివి ఉన్నట్టుగా సృష్టించి ప్రైవేటు పాఠశాలలను అనుమతించినట్లు స్థానికంగా తీవ్ర ఆరోపణలు ఉన్నాయనీ ఆరోపించారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల విద్యా వ్యవస్థపై ప్రజల నమ్మకం తక్కువవుతోందనీ, చట్టబద్ధంగా అనుమతులు లేని పాఠశాలలపై తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలనీ, బాధ్యత లేని అధికారులపై విచారణ జరిపి చట్ట పరమైన, శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# అనుమతులు లేని పాఠశాలలను మూసి వేయాలి

**- భీమ్ ఆర్మీ జిల్లా అద్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్**

**కరపత్రం ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జూన్ 16**

అనుమతులు లేని ప్రైవేట్ పాఠశాలలు మూసివేయాలని భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్ బహుజన సేన జిల్లా అధ్యక్షులు జింక శ్రీధర్ లు రాజన్న సిరిసిల్ల విద్యాధికారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ప్రతి సంవత్సరం ఎలాంటి అనుమతులు లేకుండా పుట్టగొడుగుల ప్రైవేటు



పాఠశాల పుట్టుకస్తున్న అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలకు తోక పేర్లు, ఒలంపియాడ్, కాన్సెప్ట్ డిజి ,సీబీఎస్సీ ,టెక్నో వంటి పేర్లను తగిలించుకొని విద్యార్థి తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని అన్నారు. ప్రవేట్ స్కూల్ యాజమాన్యాలు వ్యాపారమే ధ్యేయంగా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూన్న  ఎంఇఓ ల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది  అని అన్నారు పుస్తకాలను వేల రూపాయలకు అమ్ముకుంటున్నారని అన్నారు. ఇంత జరుగుతున్న అధికారులు చూసి చూడనట్టు ఉండడం బాధాకరమని, వెంటనే నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నటువంటి ప్రైవేట్ పాఠశాలలను అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలను సీజ్ చేయాలని డిమాండు చేశారు.లేని పక్షంలో లో అనుమతులు లేని పాఠశాలల ముందు ఆందోళన కార్యక్రమాలు చేపట్టు తమని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో నాయకులు హరీష్ . రంజిత్,విజయ్ ,తదితరులు పాల్గొన్నారు

# అన్నదాన కార్యక్రమం నేటికి 1515 రోజులు

**కరపత్రం ప్రతినిధి వేములవాడ జూన్ 16**

మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1515 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో సోమవారం రోజున లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా పెళ్లిరోజు సందర్భంగా గర్షకుర్తి గిరిధర్ శర్మ సంధ్యారాణి దంపతులు, కూతురి పుట్టినరోజు సందర్ హైదరాబాద్ వాస్తవ్యులు లక్కాకుల రవికుమార్ నాగశిరీష దంపతులు, సోమవారం సందర్భంగా పేదల అన్నదానానికి జగిత్యాల వాస్తవ్యులు నల్ల వసంత సతీష్ దంపతులు శాశ్వత దాతలుగా జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత దంపతులు, ప్రతాప సంపత్ స్వప్న దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివ



దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని పేదలకు అన్నదాన కార్యక్రమానికి





సహకారం అందించాలను కునే దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించా లని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, పసుల శ్రీనివాస్, సగ్గు రాహుల్ తదితరులు పాల్గొన్నారు

# హామీలను నెరవేర్చని కూటమి ప్రభుత్వం

**కరపత్రం ప్రతినిధి తిరుపతి,జూన్16**

ఇచ్చిన హామీలను ఏడాదైనా నెరవేర్చ లేకపోయారని  కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి ఆర్కే రోజా హాట్ కామెంట్స్ చేశారు. ఇది మంచి ప్రభుత్వం కాదని.. ముంచే ప్రభుత్వం అని విమర్శించారు. 143 హామీలతో పాటు సూపర్ సిక్స్ ఇస్తామని చెప్పి.. ఒక పథకంను కూడా అమలు చేయడానికి వారికి మనసు రాలేదని ఎద్దేవా చేశారు. సీఎం చంద్రబాబు సూపర్ అమలు చేశామని చెప్పడంపై ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఉలిక్కిపడ్డారన్నారు. ఒక్క పథకంను అమలు చేయకుండా, ఒక్క అభివృద్ధి పని చేయకుండా.. అన్ని చేశామని చంద్రబాబు చెప్పడంపై ప్రజలు తమను తాము గిల్లి మరీ చూసుకుంటున్నారన్నారు. 30 లక్షల మంది తల్లులకు 'తల్లికి వందనం' ఇవ్వకుండా కూటమి ప్రభుత్వం మోసం చేసిందని రోజా మండిపడ్డారు. సోమవారం తిరుపతిలో మాజీ మంత్రి ఆర్కే రోజా మీడియాతో మాట్లాడారు. '143 హామీలతో పాటు సూపర్ సిక్స్ ఇస్తామని చెప్పి ఒక పథకంను అమలు చేయడానికి వారికి మనసు రాలేదు. సీఎం చంద్రబాబు సూపర్ అమలు చేశామని చెప్పడంపై ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఉలిక్కిపడ్డారు. ఒక్క పథకంను అమలు చేయకుండా, ఒక్క అభివృద్ధి పని చేయకుండా.. అన్ని చేశామని చంద్రబాబు చెప్పడంపై ప్రజలు తమను తాము గిల్లి మరీ చూసుకుంటున్నారు. నిరుద్యోగ భృతి ఇవ్వలేదు, అమ్మ ఓడి ఇవ్వలేదు, విద్యాదీవెన ఇవ్వలేదు.. ఇలా ఏ ఒక్క హామీ నెరవేర్చలేదు. వైఎస్ జగన్ పొదలి పర్యటనకు వచ్చిన ప్రజలను చూసి భయపడి రాత్రి 'తల్లికి వందనం' జీవో విడుదల చేశారు. 30 లక్షల మంది తల్లులకు తల్లికి వందనం ఇవ్వకుండా కూటమి ప్రభుత్వం మోసం చేసింది. తల్లికి వందనం పథకం కాదు తల్లికి కోతల పథకం అది' అని ఆర్కే రోజా విమర్శించారు. 'ఒకే అకౌంట్లో, ఒకే ఆధార్ నెంబర్తో 80-100 మంది పిల్లలకు ఎలా డబ్బులు పడ్డాయి?.. ఈ డబ్బులు ఎక్కడికి వెలుతున్నాయి. కెమెరాల ముందు సవాలు చేయడం, తొడలు కొట్టడం కరెక్ట్ కాదు. నారా లోకేష్ విద్యాశాఖ మంత్రిగా ఉండటంతో ఎంతో మంది పిల్లల జీవితాలు నాశనమయ్యాయి. సవాల్ చేయడానికి లోకేష్ గారికి ఏ అర్హత ఉంది?. కేవలం పబ్లిసిటీ కోసమే పథకాలు ఇస్తూ అన్నిటిలో కోతలు విదిస్తున్నారు. రాష్ట్ర ప్రజలకు బాగా అర్థమైంది. వైఎస్ జగన్ రెడ్డిపై నోరు పారేసుకోవడం మానుకొని.. ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో చిత్తశుద్ధి చూపించాలి. రెడ్ బుక్ రాజ్యాంగం పక్కనపెట్టి.. ఎల్లో బుక్ హామీలు అమలు చేయాలి. రాష్ట్రంలోకి గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా తీసుకొచ్చి జీవితాలను నాశనం చేస్తున్నారు. ఆడపిల్లల పైన అఘాయిత్యాలు జరుగుతున్నా పట్టించుకోలేదు. వైసీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెడుతున్నారు. అన్నింటికీ సమాధానం చెప్పాల్సిన రోజు తొందరలోనే ఉంది. వెన్నుపోటు పుస్తకాన్ని ప్రతి ఓటర్కు అందించి.. కూటమి ప్రభుత్వం చేసిన మోసాన్ని వివరిస్తాం, మీ మెడలు వంచి శిక్ష వేస్తాం' అని

# ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి..

## యస్.హెచ్.ఓ లకు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సూచనలు

**కరపత్రం ప్రతినిధి సంగారెడ్డి**

సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను ఓపిగకగా విని, వారి ఫిర్యాదులను ఆయన స్వీకరించారు. ఫిర్యాది సమస్య తక్షణ పరిష్కారం కోసం సంబంధిత యస్. హెచ్.ఓ. లకు ఫోన్ ద్వారా మాట్లాడి, వారి సమస్య స్థితిని అడిగి తెలుసుకున్నారు. చట్టప్రకారం కేసులను పరిష్కరించాల్సిందిగా యస్. హెచ్.ఓ. లకు సూచనలు చేశారు. జిల్లా ప్రజలు తమ సమస్యకు పరిష్కారం దొరకని సందర్భంలో



నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, ఎలాంటి పైరవీలకు తావు లేకుండా స్వచ్ఛంధంగా జిల్లా పోలీసు కార్యాలయ సేవలను వినియోగించుకోవాలని, సమస్యలను చట్ట ప్రకారం



పరిష్కరించేందుకు, పోలీసు శాఖ ప్రజలకు మరింత దగ్గరయ్యేలా ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలసిందిగా ఎస్పీ సూచించారు.

# పులివెందుల రాజకీయం చేస్తే.. తోక కట్ చేస్తా

- విశాఖపట్నంలో వైసీపీ నేతల భూములు కబ్జా
- ముంబాయికి ధీటుగా విశాఖను అభివృద్ధి చేస్తాం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**కరపత్రం ప్రతినిధి విశాఖపట్నం,జూన్16**

వైసీపీ నేతలు పులివెందుల రాజకీయం చేస్తే.. తోక కట్ చేస్తానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. విశాఖపట్నంలో వైసీపీ నేతలు భూములు కొట్టేశారని ఆరోపించారు. ఎవరైనా భూముల జోలికి వస్తే...వెన్నులో భయం వచ్చేలా చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. గతజగన్ ప్రభుత్వంలో తీసుకువచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేశామని గుర్తుచేశారు.వైసీపీ నేతల మాటలను విశాఖ వాసులు నమ్మలేదని..మొన్నటి ఎన్నికల్లో ఫ్యాన్ పార్టీనిని ఘోరంగా ఓడించారని చెప్పారు. విశాఖకు కూటమి ప్రభుత్వం రుణపడి ఉందని...ఎంత చేసిన తక్కువే అనిపిస్తోందని అన్నారు. ముంబాయికి ధీటుగా విశాఖను అభివృద్ధి చేస్తామని ఉద్ఘాటించారు. సోమవారం విశాఖపట్నంలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశంచేశారు. రాష్ట్రం అంతా ఒక ఎత్తు...విశాఖ ఒక ఎత్తు అని తెలిపారు. తాను మెచ్చిన నగరం విశాఖ...మంచి వాళ్లు ఎక్కువగా ఉన్న నగరం విశాఖ అని అభివర్ణించారు. ఒక కోటి సభ్యత్వాలు ఉన్న ఏకైక పార్టీ టీడీపీనేనని ఉద్ఘాటించారు. ఎత్తిన జెండా దించకుండా..ఎంతోమంది కార్యకర్తలు మనకు ఉన్నారని ప్రశంసించారు. మనది రాజకీయ బంధం కాదు.. కుటుంబ బంధం..కార్యకర్తల గౌరవాన్ని పెంపొందిస్తానని అన్నారు. టీడీపీ కార్యకర్తలు చాలా పవర్ ఫుల్గా ఉంటారని చెప్పారు. కార్యకర్తలకు అలక వస్తే.. కాడి వదిలేస్తారు..కానీ ఏ పార్టీలోకి వెళ్లరని కొనియాడారు. ఇక పార్టీ కార్యకర్తలు అలిగే పరిస్థితిని తాను ఎప్పుడూ రానివ్వనని మాటిచ్చారు. ఎన్నికల ముందు మనం ఎన్నో హామీలు ఇచ్చాం..మనం మీద నమ్మకంతో భారీ మెజార్టీ ఇచ్చారని.. దీంతో ఢిల్లీలో కూడా మన పరపతి పెరిగిందని చెప్పారు. ఉమ్మడి జిల్లా టీడీపీ కార్యకర్తలు అందరూ సమీక్షకు వచ్చారని అన్నారు. తెలంగాణలో తలసరి ఆదాయం ఎక్కువగా రావడానికి కారణం టీడీపీనేనని తెలిపారు.భోగాపురం ఎయిర్పోర్టు రెడీ అవుతోందని..త్వరలోనే విశాఖలో మెట్రో వస్తుందని ప్రకటించారు. గూగుల్ డేటా హబ్‌గా విశాఖ కానుందని చెప్పారు. అనకాపల్లి జిల్లాలో మిట్టల్ స్టీల్ ఎ÷-లాంటు వస్తోందన్నారు. స్టీల్ ప్లాంట్లను కాపాడింది ఎన్డీయే ప్రభుత్వమేనని... ఇటీవల ఆర్థిక ప్యాకేజీ కూడా వచ్చిందని పేర్కొన్నారు. 'విశాఖపై అభిమానంతో ఎన్నో చేస్తున్నాం...అభివృద్ధిలో రాజీ పడను. రైల్వేజోన్‌కి భూమి కేటాయించాం.. పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. అసెంబ్లీలో అమరావతికి మద్దతు ఇచ్చి...మూడు రాజధానులు అన్నారు. అమరావతిని స్మశానంతో పోల్చారు. విశాఖను టూరిజం హబ్‌గా చేస్తాం...ఆకాశమే హద్దుగా విశాఖను అభివృద్ధి చేస్తాం. పాఠశాలలు తెరిచే లోపు...తల్లికి వందనం ఇస్తామని చెప్పాం, మాట నిలబెట్టుకున్నాం. ఎంతమంది పిల్లలు ఉన్నా..తల్లికి వందనం ఇచ్చాం. ఈ విషయాన్ని కాలర్ ఎత్తుకొని కార్యకర్తలు చెప్పాలి.అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో కూడా ఏపీ లాంటి సంక్షేమ అభివృద్ధి పథకాలు లేవు. డీఎస్సీ నోటిఫికేష్ ఇచ్చాం. వైసీపీ హయాంలో ఒక టీచర్ ఉద్యోగం ఇవ్వలేదు. దీపం పథకాన్ని నేనే ప్రారంభించాను..ఇప్పుడు ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. రోడ్డు మీద గుంత లేకుండా మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలి. ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తాం. రైతులకు మాట ఇచ్చిన ప్రకారం రూ.21 వేలు ఇస్తాం. రాష్ట్రంలో ఉన్న భూతాన్ని రాజకీయ సమాధి చేశాం. 2019 ఎన్నికల ముందు నన్ను మోసం చేశారు' అని సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'జగన్ మీడియాలో బాబాయ్‌కి గుండెపోటు అని అసత్య ప్రచారం చేశారు. ఆ రోజు నేను దోషులను జైల్లో పెట్టి ఉంటే...మనం అప్పుడు ఓడిపోయే వాళ్లం కాదు. బాబాయ్ హత్యపై... నాటకాల రాయుడు నాటకాలు ఆడాడు. నారాసుర రక్త చరిత్ర అని అన్నాడు. కోడి కత్తి, గులక రాయి డ్రామాలు ఆడారు..మొన్నే ఆయన ఇంటి దగ్గర అగ్నిప్రమాదం డ్రామా ఆడారు. పొదలిలోకి వెళ్లాడు.. అక్కడ రైతులను రెచ్చగొట్టారు..ఎదురొస్తే...తొక్కిస్తామని ప్లకార్డ్స్ ప్రదర్శించారు. నా వద్ద...మీ రౌడీయిజం చెల్లదు.. నేను ప్రజాస్వామ్య బద్ధంగా వెళ్తాను. గంజాయి , డ్రగ్స్‌కి రాష్ట్రంలో చోటు లేదు. రౌడీలకు వత్తాసు పలికితే కఠిన చర్యలు. నేను రాజకీయ పోరాటం చేశాను..నాకు ఎవరి మీద కక్ష లేదు, రాష్ట్ర అభివృద్ధి ముఖ్యం..ఎవరు తప్పు చేసినా వదిలే ప్రసక్తి లేదు. వాట్సాప్ గవర్నెన్స్‌కి శ్రీకారం చుట్టాం. ఏపీ రోడ్లను బ్రహ్మాండంగా తయారు చేసే బాధ్యత నాది..పోర్టు, ఎయిర్ పోర్టులను అభివృద్ధి చేస్తాం.

# కాళేశ్వరం అవినీతి జగమెరిగిన సత్యం

**కరపత్రం ప్రతినిధి సిద్దిపేట,జూన్16**

తప్పుచేసిన వారు ఎవరైనా ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా కేసులు ఎదుర్కోవాల్సిందే.. శిక్ష అనుభవించాల్సిందేనని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. సోమవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని టీహెచ్ఆర్ నగర్‌లో హాస్టల్ ప్రహరీ గోడకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడారు. విచారణ నిజాయితీగా జరగాలని కోరారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందనేది అందరూ చెబుతున్న మాట అని చెప్పారు ఎంపీ రఘునందన్‌రావు. కాళేశ్వరం అవినీతికి గత ముఖ్యమంత్రి కేసీఆర్, గత ప్రభుత్వంలో పనిచేసిన మంత్రులు, అధికారులు బాధ్యత వహించాలని, విచారణ త్వరగా పూర్తి చేయాలని ఎంపీ రఘునందన్‌రావు డిమాండ్ చేశారు. 18 నెలలుగా కాళేశ్వరం విచారణ కమిషన్ సమయాన్ని రేవంత్ ప్రభుత్వం రెండేసి నెలలుగా పెంచుకుంటూ పోవడంతో ప్రజల్లో కక్ష సాధింపు చర్యలనే అనుమానం కలుగుతోందని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు తెలంగాణలో ఎదుగుతున్న బీజేపీని కనపడనీయకుండా చేసేందుకు కుట్ర చేస్తున్నారని  ఎంపీ రఘునందన్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్, కేటీఆర్, కవితలది ఇంటి సమస్య, పైసల పంచాయితీ, రాజకీయ వారసత్వ పంచాయితీ అని ఎంపీ రఘునందన్‌రావు ఆరోపించారు. కవిత ఏం మాట్లాడుతుందో ఆమెకే తెల్వదని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు తాము అధిక ప్రాధాన్యం ఇస్తామని.. పోటీ చేసే వారిని తప్పకుండా గెలిపించుకుంటామని ఉద్ఘాటించారు. కేంద్రమంత్రి
వర్గంలో నూటికి 80 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ప్రాధాన్యం ఇచ్చామని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రకటించిన విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చాకే స్థానిక ఎన్నికలకు పోవాలని కోరారు. బీసీల పక్షాన బరాబర్ బీజేపీ ప్రశ్నిస్తోందని అన్నారు. బీసీ రిజర్వేషన్లు కోసం కొట్లాడుతామని ఎంపీ రఘునందన్‌రావు పేర్కొన్నారు.